సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,17 డిసెంబర్ 2024



# ప్రతి ఒక్కరూ ప్రేమ, దయాగుణం కలిగి జీవించాలి



**– ప్రేమ తత్వమే క్రీస్తు తత్వం – క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర మంత్రి సుభాష్**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** సమస్త మానవాళి రక్షణ కోసం యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని, ఆయన కలిగిన ప్రేమ, కరుణ,శాంతి,దయాగుణం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలనిరాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.రామచంద్రాపురం నియోజవర్గంలోని పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ కాజులూరు మండలంలోని ఉప్పుమిల్లి చర్చిలో సోమవారం జరిగింది.ఈ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి సుభాష్ పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ క్రిస్మస్ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పెద్ద పండుగ అని,క్రీస్తు జన్మించిన ఈశుభదినం మీఅందరి జీవితాల్లో వెలుగులు, ఆనందం నిండాలని ఆకాంక్షించారు. యేసుక్రీస్తు పుట్టిన నాటి నుంచి మన కాలగమనాన్ని లెక్కిస్తున్నారని, అందుకే క్రీస్తు పూర్వం..క్రీస్తు శకంగా పిలుస్తారని, ఇది క్రీస్తు పుట్టుకకు నిదర్శనంగా మంత్రి సుభాష్ పేర్కొన్నారు. సాటివారి పట్ల క్షమాగుణం, తగ్గింపు జీవితం, దయ, కరుణ చూపిస్తూ క్రీస్తు మార్గంలో నడవాలని సూచించారు. ప్రేమ తత్వమే క్రీస్తు తత్వమని, అయన మార్గం ప్రపంచ మానవాళికి అనుసరణీయమన్నారు. క్రీస్తు జననం ప్రపంచ మానవాళికి సంతోషకరమైన వార్తగా అభివర్ణించారు. క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఈ క్రిస్మస్ వేడుకలో రాజబాబు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పాస్టర్ కొమ్ము రాజుబాబు మంత్రి సుభాష్ చేతుల మీదుగా నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ క్రిస్మస్ వేడుకల్లో ఆనందకుమార్, సంతోష్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుటకు
# స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు దోహదం

**– కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుటకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ఎంతగానో దోహద పడతాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ కోటా ఉద్యోగాలలో రిజర్వేషన్ కోల్పోతున్నారని, రాష్ట్ర విద్యార్థులకు విద్యా, ఉద్యోగాలలో ఉత్తమ ఫలితాలు అందజేయడానికి తాను కృషి చేస్తానని తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ తెలిపారు. హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థకు గతంలో అనేక విశ్వవిద్యాలయాలు అనుమతులు మంజూరు చేసారని, మరింత సమర్థవంతంగా మన రాష్ట్రంలో ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ అభివృద్ధి కొరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ బోధన ద్వారా విద్యార్థులలో శారీరక, మానసిక దృఢత్వంతో పాటు యోగా, మెడిటేషన్, ఆత్మ విశ్వాసం పెరుగుతుందని ఆయన చెప్పారు. ముఖ్యంగా ఉన్నత విద్యా విభాగాల్లోనూ, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు, డెంటల్ కాలేజీలు, ఫార్మసీ కళాశాలల విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్



అవసరం అని, వీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అనుబంధంగా గల అన్ని కళాశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలు ప్రారంభించుటకు అనుమతులు మంజూరు చేసారని, సదరు కార్యకలాపాలలో భాగంగా మెడికల్ క్యాంపులు, సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా విధ్య, ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా, అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలోనే రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ద్వారా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ఉన్నతవిద్యా ఉద్యోగాలలో రిజర్వేషనుకై జిఓ విడుదల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరతానని తెలిపారు. హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలను అమలు చేయడంలో తాను కృషి చేస్తానని పార్లమెంటు సభ్యులు ఉదయ శ్రీనివాస్ తెలిపారు. అలాగే సంస్థ రాష్ట్ర నోడల్ అధికారి మహమ్మద్ హబీబ్ బాషా కు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తమ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర యూత్ మరియు స్పోర్ట్స్ మంత్రిత్వ శాఖ అనుమతితో సెంట్రల్ టీం ద్వారా నియమితమైన హిందుస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ గైడ్స్ స్టేట్ కోర్డినేటర్ మహమ్మద్ హబీబ్ బాషా తెలిపారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయంలో విజయవంతముగా ముగిసిన అటల్ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** ఆదిత్య విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఆరు రోజులపాటు నిర్వహించిన అధ్యాపక నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం విజ్ఞానదాయకంగా విజయవంతంగా ముగిసింది అని విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో–ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎఐసిటిఇ టీచింగ్ అండ్ లెర్నింగ్ అకాడమీ స్పాన్సర్ చేసిన ఎఐ మరియు ఎమ్ఎల్ ఎంపవర్మెంట్ ఇన్ ఎనర్జీ స్టోరేజ్ అండ్ అడ్వాన్స్డ్ రోబోటిక్స్ అనే అంశంపై నిర్వహించిన జాతీయ కార్యక్రమంలో ప్రముఖ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారని చెప్పారు. తరచు ఇటువంటి శిక్షణాతరగతులు నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయులకు ఆయా విభాగాల్లో జరుగుతున్న నూతన ఆవిష్కరణలపై అవగాహన కలుగుతుంది, తద్వారా విద్యార్థులకు మెరుగైన బోధన ఇవ్వడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎమ్.బి.శ్రీనివాస్, ప్రో డిప్యూటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, డీన్స్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఇంచార్జి డాక్టర్ భీముని వర ప్రసాద్, కోఆర్డినేటర్స్ డాక్టర్ పి.వి.ఏలుమలై, డాక్టర్ సందీప్ కునార్ మరియు టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్, ఇతర కళాశాలల టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## కళాశాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** దేవీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలంకు సోమవారం గ్రీవెన్స్‌లో వినతి పత్రాన్ని అందజేసినట్టు ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీరు తెల్లం శేఖర్ మాట్లాడుతూ పోలవరం జాతీయ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ముంపునకు గురైన దేవీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తక్షణమే శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలంకు వినతిపత్రం అందజేశామని తెలియజేశారు.

ఈ విషయంపై రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించామని దేవీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నిధులు మంజూరై వచ్చిన వెంటనే భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆదివాసి జేఏసీ నాయకులకు, పారా లీగల్ వాలంటీర్లకు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేం ద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్, దేవీపట్నం ఆదివాసి జేఏసీ కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు, ఎస్.మల్లి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరాధార ఆరోపణలు తగవు



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి హుండీ ఆదాయం లెక్కింపులపై వచ్చిన ఆరోపణలు అవాస్తమని డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్‌రావు అన్నారు. ఆయన సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 12 న జరిగిన కార్యక్రమం అంతా సిసి కెమెరాల నిఘాతోపాటు దేవాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగిందన్నారు. ఈ లెక్కింపు కార్యక్ర మంలో ఐదు లక్షలు గోల్మాల్ చేశారని ఓ పార్టీకి చెందిన వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారన్నారు. ఆలయానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా తప్పుడు ప్రసారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేసిన ఆ వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు.

## ఘనంగా ధనుర్మాసం ప్రారంభోత్సవం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయంలోని గోదాదేవి అమ్మవారి సన్నిధిలో సోమవారం ధనుర్మాస వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గోదావరి జలాలను బ్యాండ్ మేళం మంగళ వాయిద్యాల మధ్య తీసుకువచ్చి అభిషేక క్రతో నిర్వహించారు. అనంతరం ద్రవిడ వేద పారాయణం, పాశుర విన్నపం తదితర కార్యక్రమాలను అర్చక బృందం కన్నుల పండుగ నిర్వహించారు. ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్‌రావు పర్యవేక్షించారు.

## క్యాన్సర్ బాధితునికి మంత్రి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున్న, నిరుపేద కుటుంబానికి చెందిన రామచంద్రపురం తొరంవారి వీధికు చెందిన మచ్చా వీరభద్రరావుకు రాష్ట్ర కార్మికశాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. సోమవారం రామచంద్రపురంలోని మంత్రి గృహానికి వచ్చిన వీరభద్రరావు భార్య దేవి తన భర్త క్యాన్సర్ వ్యాధితో పలు ఇబ్బందులు పడుతూ, అనారోగ్యంతో మంచానపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. తక్షణం స్పందించిన మంత్రి సుభాష్ తన సొంత నిధులను హెచ్చించి రూ.20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మంచి వైద్యం అందించి త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. మానవతా దృక్పథంతో మంత్రి సుభాష్ స్పందించి ఆర్థిక సహాయం అందించటం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

# 573 సేవాకార్యక్రమాలతో బెస్టు క్లబ్‌గా లయన్స్ రాజమండ్రి



రాజమండ్రి,మేజర్‌న్యూస్ : లయన్స్ డిస్ట్రిక్ జోన్ చైర్ పర్సన్ తుమ్మిడి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ రాజమహేంద్రవరంసారధ్యంలో సాయినగర్‌లోని లయన్స్ చిల్డ్రన్స్ పార్క్‌లో ఘనంగా జోన్ సోషల్‌మీట్ జరిగిందని లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం అధ్యక్షులు మద్దుల వి.ఎస్.శ్రీరామ్ గుప్తా తెలిపారు.లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం, లయన్స్ క్లబ్ రాజమండ్రి సంస్కృతి, లయన్స్ క్లబ్ రాజమండ్రి రైన్బో, లయన్స్ క్లబ్ రాజమండ్రి సెంట్రల్ పవర్, లయన్స్ క్లబ్ బొమ్మూరు సెంట్రల్ సంయుక్తాధ్వర్యంలో జరిగిన జోన్ సోషల్‌మీట్‌లో 300 మంది సభ్యులు పాల్గొన్నారు. జోన్ చైర్ పర్సన్ తుమ్మిడి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సమావేశంలో అందకీ స్వాగతం పలికారు. జోన్‌లో 5 క్లబ్బులు వారు చేసిన సేవ కార్యక్రమాలను గుర్తించి లైన్స్ జోన్ చైర్ పర్సన్ తుమ్మిడి అరుణ్ కుమార్ 573 కార్యక్రమాలు చేసిన బెస్ట్ క్లబ్‌గా లైన్స్ క్లబ్ రాజమహేంద్రవరం నిలిచింది. బెస్ట్ ప్రెసిడెంట్‌గా రాజమహేంద్రవరం ప్రెసిడెంట్ మద్దుల వి.ఎస్.శ్రీరామ్ గుప్తా, బెస్ట్ సెక్రెటరీగా లైన్స్ క్లబ్ రాజమహేంద్రవరం సెక్రటరీ వెన్న కుమారస్వామి, బెస్ట్ ట్రెజరర్ లైన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఉలఘంటి రాఘవరావుతోపాటు వివిధ సేవలను గుర్తించి రాజమహేంద్రవరం క్లబ్బుకు బెస్ట్ 10 అవార్డును అందచేసారు. లయన్ ఆఫ్ ది జోనుగా గొల్లపూడి వీర వెంకటరమణమూర్తి చక్కటి బస్ షెల్టర్‌ను స్పాన్సర్ చేసినందుకు ప్రత్యేక అవార్డుతో సత్కరించారు. లయన్స్ క్లబ్ రాజమండ్రి సంస్కృతి కి ఆరు అవార్డులు, లైన్స్ క్లబ్ సెంటోనియల్ పవర్ చేసిన కార్యక్రమములను గుర్తించి జోన్లో సెకండ్ బెస్ట్ క్లబ్బులుగా గుర్తించడమైనది. సెంటెనెల్ పవర్ క్లబ్బు మెంబర్షిప్ బెస్ట్‌తో మొత్తం 7 అవార్డును అందచేసారు. కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు గ్రంధి వెంకటేశ్వరరావు, మంగతాయారు, బాదం బాలకృష్ణ, లింగమల్లి కృష్ణమూర్తి, ప్రత్యేక అతిథిగా లయన్స్‌డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్ కుమార్ మరియు వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వజ్రపు కోటేశ్వర రావు, గౌరవ అతిథిగా విచ్చేసిన రీజినల్ చైర్ పర్సన్ లైన్ వాణిశ్రీ తదితరులు పాల్గొని అవార్డులను అందుకున్నవారిని, వారు చేసిన సేవలను కొనియాడారు. సంధానకర్తగా లక్ష్మీ వసంత కుమారి వ్యవహరించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ లైన్ మాధవరావు, బుచ్చిరాజు, చిన్నబాబు, కొల్లూరి గోపాలకృష్ణ, నారాయణ, సురేష్, రామకృష్ణ, రమనే మరియు జయశ్రీ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు



**– మంత్రి సుభాష్, కలెక్టర్ మహేష్ కుమార్‌లతో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎమ్మెల్యేల భేటీ**

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లాకు చెందిన ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. సోమవారం అమలాపురంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి, ఎమ్మెల్యేలు పలు అంశాలుపై సుదీర్ఘ చర్చలు జరిపారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రివాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు,కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ లు సమావేశమై తమ నియోజకవర్గాల్లో, అలాగే జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు మాసాలు కావస్తున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి ఆయా జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల అమరావతిలో రెండు రోజులపాటు నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో కలెక్టర్లతో పాటు మంత్రులకు కుడా దిశ నిర్దేశం చేశారు. అదే స్ఫూర్తితో మంత్రి సుభాష్‌తో జిల్లాకు చెందిన శాసనసభ్యులు అందరూ ఒకేచోట సమావేశమై అభివృద్ధి పనులపై శాఖల వారీగా సమీక్షించుకోవడం జిల్లా ప్రగతి,పురోభివృద్ధికి బాటలు పడనున్నాయి. ముఖ్యంగా జిల్లాలో తాగునీటి సమస్య, గుంతల రోడ్ల నిర్మాణం, విద్యా, వైద్యం, నిరుద్యోగ నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్‌తో కలిసి సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్–2047 లక్ష్యంగా తగు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వివరించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన మంత్రి సుభాష్, శాసనసభ్యులు అందరూ ఐక్యతా నినాదంతో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం చేసిన చర్చలు, సఫలీకృతమై మంచి ఫలితాలు వస్తాయనడంలో సందేహం లేదు. గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ అమరావతిలో ఉండటంవల్ల ఈసమావేశానికి అందుబాటులో లేరు. జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు అందరూ సమావేశమై చర్చించడం జిల్లా ప్రగతికి నాంది పడుతుందని కూటమి నాయకులు, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

**– డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన కమిషనర్ భావన**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి కమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు ఎనిమిది మంది డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై అర్జీలు అందాయి. వాటిపై కమిషనర్ భావన సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, నగరపాలక సంస్థ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎస్ఈ కామేశ్వరరావు, మేనేజర్ సత్యనారాయణ, ఏడీహెచ్ సిరిల్, టీపీఆర్వో శైలజ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాబిస్ వ్యాధితో వ్యక్తి మృతి

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ఆత్రేయపురం గ్రామం, కుమ్మరి వీధికి చెందిన మానేపల్లి దుర్గాప్రసాద్ 37 వివాహమై ఒక అమ్మాయి ఒక అబ్బాయి సంతానం ఏపీఎస్ఆర్టీసీ నందు ప్రైవేటు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మూడు నెలల క్రితం రాత్రి సమయంలో తన ఇంటి వద్ద ఉండగా చేతిపై కుక్క కరిసింది.

ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స పొందాడు. శనివారం ఆరోగ్యం బాగోలేక కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్‌లో జాయిన్ చేయగా అక్కడ వైద్యులు పరీక్ష చేసి రాబిస్ సోకిందని తెలిపారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బి.శ్రీనివాస్ తెలిపారు.

## జనరల్ నాలెడ్జిలో నేషనల్ నెంబర్ వన్ కార్తికేయ




**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం గ్రామానికి చెందిన పారి కార్తికేయ భద్రాచలంలో ఏడవ తరగతి శ్రీవిద్య స్కూల్లో చదువుతున్నారు. ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా జనరల్ నాలెడ్జ్ పరీక్షలలో జాతీయస్థాయి మొదటి ర్యాంకు సాధించారు.

కార్తికేయ తండ్రి వినీల్ కళ్యాణ్ మణుగూరు గవర్నమెంట్ పాలిటెక్నికల్ కళాశాల లెక్చరర్ తల్లి స్రవంతి గ్రామపంచాయతీ కార్యదర్శి తాత పారి సోమయ్య రిటైర్డ్ టొబాకోర్డు ఉద్యోగి. కార్తికేయకు ర్యాంక్ రావడం పట్ల కూనవరం మండలంలో హర్షం వ్యక్తం చేశారు.

## ముందు ప్రణాళికలతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి -ఎంపీపీ జెడ్పిటిసి




**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాలంటే ముందుగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జడ్పిడిసి బడుగుల జ్యోతి అన్నారు. సోమవారం మండల పరిషత్ సమావేశపు హాలు నందు ఎంపీడీవో యాదగిరేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఒకరోజు శిక్షణఇవ్వడం జరిగింది.2025 26 కు చెంది గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళిక పై అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. అలానే డి ఎల్ పి ఓ నరసింహారావు పాల్గొని ప్రణాళికకు సంబంధించి పలు సూచనలు చేశారు.మండలానికి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధనపై 2రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతం చేయాలి- ఎంపిడిఓ




**అల్లవరం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచులు, సెక్రటరీలు, మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బందికి 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు' పై అల్లవరం మండలంలో 2 రోజుల శిక్షణా కార్యక్రమం ఈ నెల 17,18 తేదీలలో నిర్వహణ పై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్ కు ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి అందరు సర్పంచులు, సంబధిత సచివాలయం సిబ్బంది హాజరు అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఈఓపిఆర్‌డి ను ఆదేశించారు. డిజిటల్ అసిస్టెంట్స్ అందరూ డేటా ఆన్లైన్‌లో ఎంటర్ చేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏఓ బి.లక్ష్మణ రావు, ఈఓపిఆర్&ఆర్‌డి యు.నాగేంద్ర, కార్యదర్శులు రాజ్‌మోహన్,శ్రీనివాస్, సత్యనారయణ, శంకర్ ప్రసాద్, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 'ఆదివాసీ' భవన నిర్మాణానికి నడుం కట్టాలి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరంలో ఆదివాసీ భవన నిర్మాణానికి గిరిజన ఉద్యోగులు, యువత నడుం కట్టాలని ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.ఆదివాసీ గిరిజన ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యవర్గ సమావేశం, సంఘం జిల్లా ఎన్నికలు రంపచోడవరం ఆదివాసీ భవన నిర్మాణ స్థలంలో నిర్వహించినట్లు ఆదివాసీ సంఘాల నాయకులు తెలిపారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ఆదివాసీ సంఘాల పెద్దలు, మేధావులు, ఉద్యోగులు హాజరై గిరిజన జాతిఔన్నత్యం, సంక్షేమం కోసం త్యాగం చేయగల నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. తొలుత ఇప్పటి వరకూ పనిచేసిన అధ్యక్ష, కార్యదర్శులు నివేదిక సమర్పించిన తర్వాత ఎన్నికలు నిరహించడం జరిగింది. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షునిగా సీనియర్ ఆదివాసీ గిరిజన ఉద్యోగ సంఘ నాయకులు కత్తుల ఆదిరెడ్డి, కంగల శ్రీనివాస్, బొరగా పొట్టిదొర పై భారీ ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికలను ఉద్యోగ సంఘం పెద్దలు కంగల పోతురాజు, సమర్త కృష్ణ, బొగ్గుల కాటంరెడ్డి నేతృత్వంలో ఎన్నికల అధికారులుగా మిర్తివాడ చిన స్వామిరెడ్డి, కుంజం అగ్గి దొర, పరిసిక అప్పన్నబాబు వ్యవహరించారు. పేపర్ బ్యాలట్ వోటింగ్ పద్దతి ప్రకారం నిర్వహించి, ఎన్నికలఫలితాలను ప్రకటించడం జరిగినది. ఆ తర్వాత మిగతా జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకొని, కొత్త కార్యవర్గంతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈనూతన జిల్లా కార్యవర్గం



రెండు సంవత్సరాల కాలపరిమితితో పనిచేస్తుందని, కార్యవర్గ సభ్యులందరూ సంఘం కట్టుబాట్లు, నీతి నియమాలు,లక్ష్యాలు, ఉద్దేశ్యాలకు అనుగుణంగా కచ్చితంగా పనిచేయాలని సూచించారు. ఈ నిబంధనలు ఎవరైనా ధిక్కరిస్తే వారిని వెంటనే సంఘం నుండి తొలగించడం జరుగుతుందని, సభ్యులు సమక్షంలో శిక్షించడం జరుగుతుందన్నారు. ఎన్నిక కాబడిన నూతన జిల్లా కార్యవర్గంలో జిల్లా అధ్యక్షులు కత్తుల ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులుగా దూసరి కనకదుర్గ, ప్రధాన కార్యదర్శిగా బొరగా పొట్టిదొర, సహాయ కార్యదర్శిగా వెలుముల ఆదిరెడ్డి,కోశాధికారిగా గంటిమల్ల కోశాధికారి, ఉపకోశాధికారి కుంజం అగ్గి దొర, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మిర్తివాడ చిన స్వామిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా కోండ్ల సత్యనారాయణరెడ్డి,విండెలకృష్ణారావు,నైని చెల్లారావు, కల్చరల్ సెక్రటరీగా కుంజం రాంబాబు, జాయింట్ కల్చరల్ సెక్రటరీ బంధం బాబూరావు,ప్రధాన సలహాదారుగా కంగల పోతురాజు, న్యాయ సలహాదారులుగా పరిసిక ప్రకాశరావు, నడిపల్లి బంగార్రాజు, కొమరం రామకృష్ణ దొర, గౌరవ అధ్యక్షులుగా విండెల సామయ్య, బొగ్గల కాటం రెడ్డి, కంగల శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా సమర్త కృష్ణ, పరిసిక అప్పన్న బాబు, నైని లచ్చిరెడ్డి, పల్లాల విశ్వనాధ రెడ్డి, కోసు బాబూరావు దొర, బొగ్గుల రత్న కుమారి, బేలెం నూకరాజు, కానెం నానిబాబు ఎన్నికయ్యారు.ఆదివాసీ గిరిజన మండలాలు, ప్రాంతాలలో, వివిధ డిపార్ట్మెంట్ లలో పనిచేయుచున్న ఆదివాసీ గిరిజన ఉద్యోగులనందరినీ సంఘ సభ్యులుగా చేర్చుకొనుటకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించడం, యుద్ధ ప్రాతి పదికన ఆదివాసీ గిరిజన భవన నిర్మాణం చేపట్టడం, ఆదివాసీ గిరిజన ఉద్యోగులు,ప్రజలు,విద్యార్థులు,యువత ఎదుర్కొం టున్న వివిధ సమస్యలు, భారత రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన వివిధ హక్కులు, చట్టాలు, ప్రభుత్వం, కోర్టు ఉత్తర్వులు పటిష్టంగా అమలు, రక్షణ కై పోరాట, ఉద్యమ కార్యక్రమాల రూపకల్పన, ఆదివాసీ గిరిజన ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కళలు, అద్దం పట్టేలా ప్రతీఆదివాసీగిరిజన గూడేలు,పాఠశాలలు, కళాశాలలో ఆదివాసీ గిరిజన పండుగలు, ఉత్సవాలు నిర్వహించడంపై తీర్మానాలు చేశారు.

## విద్యుత్ పొదుపు ప్రగతికి మలుపు

**- ఎపిఇపిడిసిఎల్ ఇఇ ప్రభాకర్**



**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** ఈ నెల 14 నుండి 20వ తేది వరకు జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పెద్దాపురం ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్. ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారోత్సవాలు పురస్కరించుకుని ఇంధన వనరులను పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని విద్యుత్ పొదుపు ప్రగతికి మలుపు అని విద్యుత్ పొదుపుగా వాడి ఆదా చేయాలని, ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఇంధన వనరులపై బావి తరాలకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కాలేజిలు, స్కూల్స్‌లలో వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఇంధన పొదుపు వక్తృత్వ పోటీలు నిర్వహించి, అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా కళాజాతలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, ర్యాలీలు పురవీధులలో నిర్వహించి ఇంధనం పొదుపు చేద్దాం - భావి తరాలకు వెలుగునిద్దాం అనే స్లోగనంతో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. కావున ప్రతీ ఒక్కరూ విద్యుతం పొదుపు చేయాలని ఆయన కోరారు.

## శృంగార వల్లభ స్వామిని దర్శించుకున్న జనసేన కోఆర్డినేటర్



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామి వారిని జనసేన పార్టీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ శశియాదవ్ సోమవారం దర్శించుకు న్నారు. ఈయనకు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు స్వామి వారి దర్శనం కల్పించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## కాండ్రకోటలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- 200మందికి కంటి పరీక్షలు**



**పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్:** పెద్దాపురం మండలం కాండ్రకోటలో సోమవారం శ్రీ కృష్ణా గీతా మందిరం అధ్యక్షులు తాటికొండ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జిఎస్ఎల్ ఆసుపత్రి (రాజానగరం) వైద్య సిబ్బంది మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌లో 200 మందికి కంటి పరీక్షలు చేయించి వీరిలో ఆపరేషన్‌కు అవసరమైన వ్యక్తులను గుర్తించి, మంగళవారం కంటి ఆపరేషన్లు చేయించడానికి తీసుకువెళ్ళడం జరుగుతుందని, అధ్యక్షులు తాటికొండ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటా రామస్వామి, బొరుసు రాజు, సిక్కం తిరుపతి రాయుడు, తుమ్మూరు రాజా, నేతి వీరభద్రరావు, ఓబిలిశెట్టి నాగభూషణం, బొజ్జ రెడ్డి, వాడ్రేవు అన్నవరం, షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో పదో తరగతి మెటీరియల్ పంపిణీ




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఉప్పరగూడెం హైస్కూల్లో యుటిఎఫ్ సీనియర్ నాయకులు బొజ్జా అశోక్ శిష్యుడు మోగిలి వెంకటేష్ ఎస్ఎస్సి విద్యార్థులు విద్యార్థులకు 2024 మ్యాచ్లో జరిగే పరీక్షలు నిమిత్తం యుటిఎఫ్ వారు తయారుచేసిన ప్రచురించిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు బజాజ్ అశోక్ ఆయన శిష్యులు మొగిలి వెంకటేష్ మాట్లాడుతూ యుటిఎఫ్ సీనియర్ నాయకులు అశోక్ సలహా మేరకు పదో తరగతి చదివే విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేపట్టమని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులు రానున్న పరీక్షల్లో మంచి మార్కులు సాధించే విధంగా ఈ మెటీరియల్ ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## అర్జీలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలి




కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రతివారం ప్రజల నుంచి అందుతున్న అర్జీలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా అధికారులు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీల పరిష్కార పురోగతిపై అధికారులతో చర్చించారు. అర్జీల పరిష్కరంలో మరింత నాణ్యతను పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులపై ప్రత్యేక దృష్టి పెట్టి క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అర్జిదారుని సమస్య పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించి సంతృప్తి స్థాయిని పెంచేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఇందుకు జిల్లాలో శాఖల వారిగా మొత్తం అర్జీలను పర్యవేక్షించేందుకు డీపీఎం ఎస్డీసీ నోడల్ అధికారిగా ప్రత్యేక బృందాన్ని నియమించడం జరిగిందన్నారు. రెవిన్యూ అంశాలకు సంబంధించి జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో జిల్లా రెవెన్యూ అధికారి, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా ఎంపీడీవోలకు సంబంధించిన అర్జిలను జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపాలిటీ పరిధిలోని అర్జీలను సమగ్ర శిక్షా ఏపీసీ, ఇతర శాఖలకు సంబంధించిన అర్జీలను జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పర్యవేక్షించి పరిష్కార నాణ్యతను పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో వి.వి.వి.ఎస్.లక్ష్మణరావు, సీపీవో పీ.త్రినాథ్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, డీపీఎం ఎస్డీసీ వెంకటేశ్వరరావు, సమగ్ర శిక్షా ఏపీసీ పీ.వేణుగోపాల్, కాకినాడ డీఎల్డీవో వాసుదేవరరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌కు 429 అర్జీలు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో(పీజీఆర్ఎస్) అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావనా, జెడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణ రావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ.త్రినాథ్ తదితర అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-429 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ శాఖలకు అందిన వినతులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించిన ఎస్టీ కమిషన్ సభ్యులు వదిత్యా శంకర్ నాయక్



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు డివిజన్‌లో కొవ్వూరు, చాగల్లు మండల పరిధిలోని సోమవారం ఏరుకులు, చెంచులు తండాలు నివసించే ప్రాంతాల్లో పర్యటించినట్లు ఎస్టీ కమిషన్ సభ్యులు వదిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు. కమిషన్ సభ్యుల వెంట కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్ జ్యోతి, తహసీల్దార్లు, ఎంపిడివో లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ సభ్యులు వదిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ, ఎస్టీ లకు చెందిన కుటుంబాలకు ప్రభుత్వం పరంగా అమలు చెయ్యాల్సిన సంక్షేమ పథకాల ప్రయోజనం పై అవగాహనా కల్పించడంతో పాటు, వాటిని ఆచరణలో చూపడమే లక్ష్యంగా అధికారులు విధులను నిర్వర్తించడం ముఖ్యం అన్నారు. ఎస్టీ సమస్యల పరిష్కారం కోసం తన వంతు గా కృషి చేస్తానని మద్దూరు గ్రామంలో అక్కడి గిరిజన ప్రజలకి హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా చదువుకోవాలని, తద్వారా మాత్రమే వారికి సమాజంలో తగిన గౌరవ మర్యాదలు వస్తాయన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి ఇండ్ల స్థలాలు, తదితర సమస్యలను తెలుసు కోవడం జరిగింది. మీ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని, వాటిని సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.కొవ్వూరు మండలం వాడపల్లి లో ఎరుకుల ఉన్న హాబిటేషన్ , తదుపరి చాగల్లు మండలం మీనానగరంలో ఉన్న చెంచుల హాబిటెషన్ సందర్శించి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందనీ పేర్కొన్నారు. సంచార జీవనం సాగించే పివిటిజి తెగలకి ఆధార్ కార్డు, రేషన్ కార్డు మంజూరు చేసేలా మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. ఇందుకోసం సర్వే చేపట్టి ఆయా కుటుంబాలను గుర్తించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనం చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## లోకకళ్యాణార్థం కోటిమహాలక్ష్మి పారాయణ యజ్ఞం -సురేష్ శర్మ



**అనపర్తి, మేజర్ న్యూస్:** ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, లోక కళ్యాణార్థం, విశ్వశాంతి కొరకు మహాలక్ష్మి కోటి అష్టక పారాయణ జ్ఞాన యజ్ఞం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సనాతన ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపకఅధ్యక్షులు దైవజ్ఞ రెడ్డి సురేష్ శర్మ అన్నారు. సురేష్ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం మార్గశిర పౌర్ణమి శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి యొక్క జన్మ నక్షత్రంలో మహా పర్వదినం పురస్కరించుకొని ప్రస్తుత టెక్నాలజీని ఉపయోగించి ఆన్లైన్ ద్వారా సుమారు 3000 మంది ఇంటింటా మహాలక్ష్మి అష్టక పారాయణ జ్ఞాన యజ్ఞము అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఎంతో శ్రమిస్తేనే కానీ సాధ్యం కానీ ఈ కార్యక్రమాన్ని దైవ సంకల్పంతో మొదలుపెట్టి దిగ్విజయంగా ప్రారంభించడం జరిగిందని సమితి కార్యదర్శి సతీష్ తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్ శర్మ మాట్లాడుతూ ఈ అష్టక పారాయణం వల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని, ఇష్ట క్యామ్యార్ధసిద్ధి, ఉద్యోగలాభం, వ్యాపార అభివృద్ధి, భోగభాగ్యాలు, శత్రు నాశనం, సుఖశాంతులు అష్టైశ్వర్య ప్రాప్తి కలుగునని వివరించారు. ఈ యజ్ఞం కొన్ని నెలల పాటు ఇంటింటా మొత్తం సభ్యులతో కోటి సార్లు అయ్యే వరకు జరుగుతుందని తెలియజేశారు. లోక కళ్యాణార్థం ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో అనేకం చేస్తామని అన్నారు.

## పెద్దాపురంలో 3304 మంది గ్రాడ్యుయేట్స్ ఓటర్లు

**- రెండవ విడతలో ఆఫ్‌లైన్‌లో 163, ఆన్‌లైన్‌లో 428**



**పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలంలో పట్టణ, మండలపరిధిలో మొదటి విడతలో 3304 మంది గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కు నమోదుచేసుకున్నారని,తహశీల్దార్ సిహెచ్. వెంకటలక్ష్మీ పేర్కొన్నారు.వీరిలో 1191 మంది స్త్రీలు, 2113 మంది పురుషులు ఉన్నారని తెలిపారు. రెండవ విడత ఆఫ్‌లైన్‌లో 163 మంది, ఆన్‌లైన్‌లో 428 మంది గ్రాడ్యుయేట్స్ ఓటుకు ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని,వీటి పరిశీలన అనంతరం తుది జాబితాను ఈ నెల 30న ప్రకటించడం జరుగుతుందని, తహశీల్దార్ వెంకటలక్ష్మీ తెలిపారు.


## ఉపాధి హామీ బహిరంగ సభలో పాల్గొన్న పిడి




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల 2023-24 సంబంధించి బహిరంగ సభ ఎంపిడిఓ డి.శ్రీలలిత అధ్యక్షతన జరిగింది. ఈ బహిరంగ సభకు డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మీ, ఎపిడి భాను ప్రకాష్‌లు పాల్గొన్నారు. పిడి వెంకటలక్ష్మీ మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి పని కల్పించాలని, అలాగే నిష్పక్షపాతంగా ఉపాధి సిబ్బంది విధులు నిర్వహించాలని ఆమె తెలిపారు.

అనంతరం డిఆర్‌పిలు ఆయా గ్రామాలలో నివేదికలను గ్రామాల వారీగా నివేదించడం జరిగింది. వీటిలో మండలానికి సంబంధించి రూ.1.34 లక్షలు ఆయా ఫీల్డ్ సిబ్బంది వద్ద నుంచి రికవరీ చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఇఓ & పిఆర్‌డి బి.వి.వి.రమణ, పి.ఆర్. జెఇ శ్రీనివాసరావు, ఎపిఓ సుధీర్, జెఇ సతీష్ కుమార్, ఎస్ఆర్‌పి, డిఆర్‌పిలు, టిఏలు దుర్గాప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, హౌసింగ్ సిబ్బంది దుర్గా శ్రీరాములు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 7 అర్జీలు




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 7 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిల్‌పిఓ కార్యాలయ ఏఓ మైధిలి, ఎ.ఎస్.డబ్ల్యూ.ఓ వాణి, హౌసింగ్ ఏఇ రవిశంకర్, తూనికలు కొలతలు శాఖ ఇన్‌స్పెక్టర్ మోహన్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
మంగళవారం,
17 డిసెంబర్ 2024


## పెళ్లికానుక అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్‌న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్లి కానుక జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పెళ్లి కానుక 20,000/- గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన ఆరుగొల్లు వెంకటరావు కుమార్తె సునీత రాణికి చెక్ అందజేశారు. పేద కుటంబాలలో ఆడ బిడ్డలా వివాహ సమయం లో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆర్ధికంగా ఆదుకుంటుంది అని ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమము నియోజక వర్గంలో తూచా తప్ప కుండా అమలు చేస్తాము అని తెలిపారు. ఈ పెళ్లి కానుక ని పొందుటకు వివాహ సమయానికి 9 రోజులకి ముందుగా ఫౌండేషన్ ఆఫీస్ నందు నమోదు చేయుంచు కోవాల్సి వున్నది. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, తాళ్లూరు సర్పంచ్ శిలామంతుల వీరబాబు, మాజీసర్పంచ్ పి వెంకటేశ్వరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, సుంకవిల్లి రాజు, కోండ్రు అప్పలరాజు, గద్దె మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎంసి ఛైర్మన్ సిరపురపు వెంకటలక్ష్మీ అకాల మృతి

**- సంతాపం తెలిపిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు**



పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :పెద్దాపురం పట్టణంలో స్థానిక గవర్నమెంట్ గరల్స్ హైస్కూల్ (పద్మనాభకాలనీలో గల) ఎస్ఎంసి ఛైర్మన్ సిరపురపు వెంకటలక్ష్మీ ఆదివారం రాత్రి అకాల మృతి చెందడంతో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బి.జె.ర వీంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు ఆకాంక్షించారు.

# పిఠాపురంలో...కలెక్టర్ వర్సెస్ కాంట్రాక్టర్

**- ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో కలెక్టర్‌తో వాగ్వాదానికి దిగిన కాంట్రాక్టర్**
**- అధికారులపై దుర్భాషలతో రెచ్చిపోయిన వైనం**
**- చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని ఆరోపణ**
**- అధికారులను దూషించలేదు : కాంట్రాక్టర్**

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** తాను చేసిన పనులకు బిల్లులు చెల్లించ లేదంటూ... ఒక కాంట్రాక్టర్ ఏకంగా జిల్లా కలెక్టర్ తోనే వాగ్వాదానికి దిగిన ఘటన పిఠాపురంలో చోటుచేసుకుంది. పిఠాపురం పట్టణం స్థానిక రథాలపేట అంబేద్కర్ హాలునందు కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి ఆధ్వర్యంలో... సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పీజీఆర్ఎస్ ) కార్యక్రమం నిర్వహించారు. పిఠాపురం పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ తాను అన్నా క్యాంటీన్ రీ మోడల్ పనులు చేయడం జరిగిందని, ఆ పనులకు సంబంధించిన బిల్లులో ఎంతవరకు చెల్లించలేదని, తనకు తరుత కథను బిల్లులు చెల్లించాలని ప్రజా ఫిర్యాదులు వ్యవస్థలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.



ఇప్పటివరకు ఈ ఫిర్యాదులు వ్యవస్థలో తన బిల్లుల విషయమై మూడుసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని కలెక్టర్ ఎదుట ఆరోపించారు. మీరు తరచూ ఫిర్యాదులు చేయాల్సిన అవసరం లేదని, బిల్లులు వస్తాయని కలెక్టర్ చెప్పే ప్రయత్నం చేయగా... సదరు కాంట్రాక్టర్ కలెక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. ఒకానొక దశలో అధికారులపై బూతు పురాణం అందుకున్నారు. పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్, పిఠాపురం పట్టణ ఎస్సై వి. మణికుమార్ సదరు కాంట్రాక్టర్ ను వారించి బయటకు పంపించే ప్రయత్నం చేశారు.

-అధికారులను దూషించలేదు : కాంట్రాక్టర్

తాను అధికారులను దూషించ లేదని కాంట్రాక్టర్ తెలిపారు. స్థానికంగా ఉన్న మున్సిపల్ అధికారులు తన నుండి కమిషన్లు ఆశిస్తున్నారని, అవి ఇవ్వకపోవడంతో తన బిల్లులు పెండింగ్లో పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు అయిదు సార్లు జిల్లా కలెక్టర్ వారిని కలిసి బిల్లులు త్వరితగతిన చెల్లింపు చేయాలని విన్నవించుకున్నానని, పిఠాపురంలో ఏర్పాటుచేసిన ప్రజా ఫిర్యాదుల వ్యవస్థలో మరొకసారి కలెక్టర్ కు తన బిల్లుల చెల్లింపు విషయమై విన్నవించేందుకు వచ్చానన్నారు. కలెక్టర్ కు వినతి పత్రం అందిస్తున్న సందర్భంలో... తమ పార్టీకి చెందిన జనసేన నాయకులు, కొంతమంది టిడిపి నాయకులు కలిసి తనను అవహేళన చేసే విధంగా మాట్లాడడంతో సహనం కోల్పోయి నాయకులను మాత్రమే దూషించానని తెలిపారు. అధికారులను దూషించానని వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

## నేటి నుండి భాగవత సప్తాహం

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ధనుర్మాస సందర్భంగా స్థానిక రామారావుపేటలోనున్న సుసర్ల వెంకట చలపతి స్వగృహములో ఈనెల 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు శ్రీమద్ భాగవత సప్తాహం జరుగుతుందని కాకినాడ సభ కార్యదర్శి కొపల్లె శేషగిరిరావు తెలిపారు. రాజమండ్రి ఉత్తరాది మఠాధికారి, సుధా పండితులు విజయ సింహాచార్ భాగవత సారోద్ధార గ్రంథము నందలి విశేషమైన అంశాలపై ప్రవచన కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 10-30 మరియు సాయంత్రం 5గం. నుండి 7గంటల వరకు జరుగుతుందని ఆయన వివరించారు. సుసర్ల వెంకట చలపతి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రవచన కార్యక్రమాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## 18న శ్రీ మరిడమ్మ అమ్మవారి హుండీల లెక్కింపు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఈ నెల 18వ తేది బుధవారం ఉదయం 10 గంటల నుండి దేవస్థానంలో గల హుండీలను దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో, రెవెన్యూ అధికారులు, పోలీస్, బ్యాంక్ సిబ్బంది సమక్షంలో హుండీలను తెరిచి లెక్కించబడునని దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి తెలిపారు.

## లాగరాయి రెవెన్యూ సదస్సులో 14 దరఖాస్తులు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని లబ్బర్తి సచివాలయంకు చెందిన లాగరాయి గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 14 భూ సంబంధిత దరఖాస్తులు వచ్చాయని డిప్యూటీ తాహసిల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చెల్లాయమ్మ తెలిపారు. ముటేషన్ కి చెంది 10, ఫ్రంట్ లైన్ ఒకటి, ఈ పాస్ బుక్ నిమిత్తం3ప్రజలనుండి అర్జీలు వచ్చినట్లు ఆర్ ఐ చెల్లయ్యమ్మతెలిపారు. భూ సంబంధిత సమస్యలు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుంటే త్వరిత గతిన పరిష్కరించడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఉత్తమ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం

**రోగులు సంతృప్తి చెందేలా వైద్య సేవలు**
**ఎంఆర్ఐ...సి.టి.స్కాన్ సక్రమంగా పనిచేసేలా చర్యలు**
**రేడియాలజిష్టును ఏర్పాటు చేస్తాం**
**రిపోర్టులు త్వరగా ఇవ్వాలి**
**ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో...**
**..ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్..జేసీ చిన రాముడు**





**రాజమండ్రి,మేజర్‌న్యూస్:**రాజమండ్రిప్రభుత్వాసుపత్రిని రాష్ట్రంలోనే ఉత్తమ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. సోమవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు,స్పెషల్ ఆఫీసర్‌గానియమించిన భాస్కరరెడ్డి హాజర య్యారు.అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలను,తీసుకోబోయే చర్యలను వెల్లడించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు సంతృప్తికరంగా బయటకు వెళ్ళేలా అన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.రెండు మూడు ఫ్లోర్ల నిర్మాణం పూర్తయిందని, అవసరమైన పరికరాలు రావాల్సి ఉందని చెప్పారు. రోగులకు మరింత మెరుగైన వైద్యం, సదుపాయాలు కల్పించాలని కృతనిశ్చయంతో ఉన్నామ న్నారు. రాజీ పడకుండా రోగులకు సేవలు అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.ఎంఆర్ఐ సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని, సి.టి.స్కాన్ ఆపరేట్ చేయడానికి రేడియాలజిష్టును ఏర్పాటు చేస్తామని, దీని కోసం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులతో సంప్రదిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం స్థాయిలో ఉన్న వాటిని త్వరగాఏర్పాటు చేయాలని అడుగుతామని చెప్పారు. యూరియాలజిస్టు, కార్డియాలజిష్టు ఇలాఅవసరమైన వారిని నియమించేందుకు చర్యలు తీసుకుంటామని,స్పెషల్ ఆఫీసర్ భాస్కరరెడ్డి అందుకే వచ్చారని చెప్పారు. వైద్య పరీక్షల రిపోర్టులు ఇవ్వడంలో జాప్యం నివారిస్తామని,గర్భిణులవిషయంలో ఎక్కువ సార్లు తిప్పకుండా రిపోర్టులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఈ ఆసుపత్రిలో ఐఎంఏ వారు సేవలు అందించేవారని, తర్వాత ఎందుకు నిలిపివేశారో వారితో మాట్లాడి మళ్ళీ వారు సేవలు అందించాలని కోరతామని చెప్పారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఆసుపత్రిలో జరిగిన నిర్లక్ష్యాన్ని సరిచేస్తున్నామని చెప్పారు. బయో వ్యర్థాలను కాల్చకుండా ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశిస్తామని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు మాట్లాడుతూ ప్రస్తుతం ఆసుపత్రిలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ఒక ప్రొఫెసర్ మరియు డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ఒక అసోసియేట్ ప్రొఫెసర్ మరియు CASR-MOగా ఒక CMO సేవలను ఉపయోగిస్తున్నామన్నారు. రాజమహేంద్రవరం ప్రాంగణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఇ-కార్నర్/బ్రాంచ్ ఏర్పాటు, రాజమహేంద్రవరంలోని జిటిజిహెచ్‌లోని ఆయుష్ మెడికల్ ఆఫీసర్లను హెచ్‌డిఎస్ నుండి సక్రమంగా ఖర్చు చేస్తూ సర్దుబాటు చేయాలన్నారు.లాండ్రీ డిపార్ట్‌మెంట్‌కోసం వినియోగిస్తున్న IFBవాషింగ్ మెషీన్ యొక్క మరమ్మతులు,GTGH, రాజమహేంద్ర వరంలోని అన్ని విభాగాలకు BSNL ఇంటర్‌కామ్ సేవలను అందించడం, 2022 అక్టోబర్ 1నుండి 2024 నవంబర్ 30 వరకు NTR వైద్య సేవ HDS నుండి చేసిన ఖర్చుల ధృవీకరణ, ఆసుపత్రి అభివృద్ధికై తీసుకోవలసిన పలు అంశాలను సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎం.లక్ష్మి సూర్యప్రభ, ఎం.డి., (ఎస్పిఎం) ఆసుపత్రికి కావలసిన పలు విషయాలపై తయారు చేసిన ఎజెండా పాయింట్లను చర్చించివాటి పరిష్కారానికై తీర్మానాలు చేయుట జరిగినది. సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎం.లక్ష్మి సూర్య ప్రభ,జిజిహెచ్ స్పెషల్ ఆఫీసర్‌గా భాస్కరరెడ్డిఆసుపత్రి కమిటీ సభ్యులు కేబుల్‌మురళి, అనూప్‌జైన్, ఉమా,గుత్తుల సత్యనారాయణ, సూపరిండెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టాలి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ : మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు** చేయడంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని రంపచోడవరం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి సుండం శ్రీనివాసదొర కోరారు.రంపచోడవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుండం శ్రీనివాసదొర ఆధ్వర్యంలో సోమవారం సర్పంచులు, యంపిటిసి సభ్యులతో జిపిడిపి, బిపిడిపి, డిపిడిపి అంశాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈకార్యక్రమంలో ముందుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి, జడ్పీటిసి పండా వెంకటలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాలలో నిర్ణయం సభలు, బాలల సభలు, మహిళలు సభలు, గ్రామ సభలు,పీసా గ్రామసభలు, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, మండల అభివృద్ధి ప్రణాళిక తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అలాగే పంచాయతీరాజ్ ఇండెక్స్ మొదలైన విషయాలపై ఈ శిక్షణ కార్యక్రమంలో సర్పంచ్‌లకు, ఎంపీటీసీ లకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కోటేశ్వరరావుముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుండం శ్రీనివాసదొరతోపాటు ఇఓపిఆర్‌డి పద్మజ, ఏపియం స్వామి, ఏపిఓ సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.జయంతి,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా సత్వర భూసమస్యల పరిష్కారం

**- కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** భూ వివాదాల పరిష్కారానికి అధికారులు, కార్యాలయాలు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన పరిష్కారానికి జాప్యం అయ్యేదని నేడు రెవెన్యూ సదస్సుల ద్వారా సత్వరమే భూ సమస్యల పరిష్కారం చేయడం జరుగుతుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొవ్వూరు పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం నందు రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూ సర్వేల పేరిట ప్రజలను మోసం చేశారని తమకు అనుకూలంగా ఉన్న వారి భూములకు మాత్రమే పూర్తిస్థాయి సర్వేలను అందించే వారిని అనుకూలం లేని వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు అండగా నిలుస్తూ భూముల సమస్యలలో ఎటువంటి జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూమి కలిగిన వ్యక్తి తమ విన్నపాన్ని అర్జీల రూపంలో సమర్పించాలని, అధికారులు అర్జీలను పరిశీలించి తమ సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, తాసిల్దార్ ఎం.దుర్గాప్రసాద్, తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంట మని రామకృష్ణ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని,క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాకు జయరాజు, జనసేన నాయకులు కొప్పాక విజయ్ కుమార్, సుంకర సత్తిబాబు రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారాలను అందించాలి

**- ప్రజా అర్జీలపై సత్వర, సమగ్ర పరిష్కారం అవసరం**
**- పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి**



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా వివిధ సమస్యల పరిష్కారం కోరకు ప్రజల నుండి అందిన అర్జీలపై సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను త్వరితగతిన అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం పిఠాపురం రధాలపేట లోని డా.బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నందు నిర్వహించిన నియోజక వర్గ స్థాయి ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్... కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, డిఎల్డిఓ కెవిన్వి ప్రసాదరావు లతో కలిసి ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఆయన సావధానంగా ఆలకించి, వారి అర్జీలపై సత్వర పరిష్కారం అందించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో ప్రధానంగా... రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఆక్రమణల తొలగింపు, ఉపాధి కల్పన, సదరమ్ సర్టిఫికేట్ల జారీ తదితర వ్యక్తిగత సమస్యలతో పాటు, ఆయా ఆవాసాల్లో ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై ప్రజల నుండి దాదాపు 198 అర్జీలు అందగా... వాటన్నిటినీ పిజిఆర్ఎస్ పోర్టల్ లో ఆన్ లైన్లో అప్ లోడ్ చేసి, అర్జీదారులకు రశీదులు అందజేసారు. ప్రజల నుండి అందిన ప్రతి ఆర్జీని నిర్ధిష్ట కాలపరిమితి లోపు నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలన్నిటిపై తగిన పరిష్కారం తప్పక అందిస్తామని, ఒకే సమస్య పై వినతి చేసేందుకు వ్యయప్రయాసలు పడి పదేపదే రానవసరం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపరం తహాశీల్దారు వేణుగోపాలరావు, మున్సిపల్ కమీషనర్ నామా కనకారావు మరియు వివిధ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మానవీయ దృక్పథంతో అర్జీల పరిష్కారం

**- ప్రజా ప్రతినిధుల ద్వారా అందిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత**



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేటు మీ కోసం సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలసి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు సంబంధించి అర్జీలు పరిష్కారంకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రతీ అర్జీకి చక్కని పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి అర్జీని ఆడిటింగు చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని నిర్ణీత సమయం లోపుగానే పరిష్కరించాలన్నారు.

- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 152 అర్జీలు - తాడేపల్లిగూడెం మండలం జగ్గనపేట గ్రామ నివాసి. బేజవాడ పల్లారావు. నా కుమారుడు నమ్మించి నాయింటి తన పేరున వ్రాయించుకున్నాడు. నన్ను చూచుటలేదు సరికదా ఇంటి నుండి వెళ్ళిపొమ్మని కొడుకు, కోడలు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. నాకు న్యాయం చేయాలని కోరారు. కాళ్ళ మండలం దొడ్డనపూడి గ్రామ వాసి. కొల్లి వెంకటరావు నా భూమి వెబ్ ల్యాండులో ఉన్న టెక్నికల్ సమస్యలను పరిష్కరించండి. నరసాపురం మండలం సీతారామపురం గ్రామ నివాసి. మారుబోయిన మహేశ్వర రావు. మా వ్యవసాయ భూముల నుండి ఓయన్ జిసి పైప్ లైనులు వెళ్ళాయి. తగిన నష్టపరిహారం ఇప్పించండి. భీమవరం పురపాలక సంఘ పరిధి నరసయ్య అగ్రహారం నివాసి. బంటుమిల్లి కృష్ణ. భీమవరం పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి. గణపవరం మండలం అర్ధవరం గ్రామ నివాసి. మంతెన పద్మావతి. మా దగ్గర బంధువులు తక్కువ ధరకు భూమి ఇప్పిస్తానని కొంత నగదును తీసుకున్నారు. నాలుగేళ్లు గడిచినా భూమి రిజిస్ట్రేషన్ జరగలేదు, తిరిగి సొమ్ములు ఇవ్వలేదని విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, కెఆర్‌ఆర్ సి డిప్యూటీ కలెక్టరు బి.శివనారాయణ రెడ్డి, డియల్డివో వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా. కె. సి. హెచ్. అప్పారావు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులుమేళం దుర్గాప్రసాదు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేట్లపాలెం హత్యల ఘటనపై పోలీసులు విచారణ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోటలో ఆదివారం రాత్రి స్థల వివాదంపై ఫ్యాక్షనిస్టు తరహాలో జరిగిన దాడి ఘటనపై డీఎస్పీ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాకినాడ, సామర్లకోట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను విచారించారు. రెండు కుటుంబాల మధ్య ఏర్పడ్డ ఘర్షణలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందగా, మరో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన జిల్లాలోని సంచలనాత్మకంగా మారింది.

## జిల్లాలో ఇంతవరకు 132 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు

**- ఇంతవరకు అక్కడికక్కడే 196 అర్జీల పరిష్కారం : జెసి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జిల్లాలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అన్నారు. ఏలూరు జిల్లాలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'మీ భూమి - మీ హక్కు' పేరుతో శుక్రవారం ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సుల నిర్వహణపై జేసీ వివరాలు తెలియజేసారు. జిల్లాలో 28 మండ లాల్లో మొత్తం 665 రెవిన్యూ గ్రామాలుండగా ఇంతవరకు 132 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సోమవారం నిర్వహించిన 31 రెవిన్యూ సదస్సుల్లో 824 మంది పాల్గొని ఆయా సమస్యలపై 326 అర్జీలను అందజేశారని, వాటిలో 15 దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. రెవిన్యూ సదస్సులలో అందిన విజ్ఞప్తులను 45 రోజులలోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇంతవరకు నిర్వహించిన 132 గ్రామ రెవిన్యూ సదస్సులకు 6558 మందీ హాజరై 1613 అర్జీలు ఇవ్వగా వాటిలో అక్కడికక్కడే 196 అర్జీలు పరిష్కరించబడ్డాయన్నారు.

రెవిన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతీ మండలానికి జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. జనవరి 8వ తేదీ వరకు ఆయా గ్రామల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులలో ప్రజలు పాల్గొని తమ భూములకు సంబందించిన సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు.